విశాల భారతి Real Talk
రియల్ టాక్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
1
ఆదివారం,
24.11.2024
హైదరాబాద్




# దుష్ప్రచారంతో మార్కెట్‌కే నష్టం..

- అన్ని అనుమతులు, నిబంధనలకు అనుగుణంగానే వాసవి ప్రాజెక్టులు
- కొనుగోలుదారుల విశ్వాసాన్ని దెబ్బతీసేలా కార్యకలాపాలు సరికాదు
- తప్పుడు కథనాలపై చర్యలకు సిద్ధమే
- వాసవి గ్రూప్ సీఎండీ యెర్రం విజయ్ కుమార్

**విశాలభారతి, హైదరాబాద్ :**

నిర్మాణ రంగంలో సుదీర్ఘ అనుభవం, కస్టమర్ల నమ్మకమే పెట్టుబడిగా వాసవి గ్రూప్ మూడు దశాబ్ధాలుగా వేలాది ఫ్లాట్లను, పదుల సంఖ్యలో వెంచర్లను చేపట్టింది. ఏనాడూ కస్టమర్ల పెట్టుబడికి అన్యాయం జరిగేలా ప్రాజెక్టులను చేపట్టలేదు, జరగలేదు. కానీ గడిచిన ఏడాదిన్నర కాలంగా వాసవి గ్రూప్‌పై జరుగుతున్న దుష్ప్రచారానికి సీఎండీ యెర్రం విజయ్ కుమార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వినియోగదారులు వారిపై పెట్టుకున్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టారు. ప్రాజెక్టులను చేపట్టడం, అమ్ముకుని సొమ్ము చేసుకోవడం కంటే విలువలు, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ అనుమతులకు లోబడి ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతోనే కస్టమర్ల తరగని విశ్వాసాన్ని సొంతం చేసుకున్నారు. వాసవి గ్రూప్ ప్రాజెక్టులపై జరుగుతున్న తప్పుడు కథనాలతో తమకొచ్చే నష్టమేమి లేదని, కస్టమర్లను ఆందోళనకు గురి చేయకుండా ప్రాజెక్టులను పూర్తి చేయడం దృష్టి సారించామన్నారు. అదే విధంగా అన్ని అనుమతులు, నాణ్యత ప్రమాణాలకు లోబడి ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్న ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న తప్పుడు ప్రచారంతో కస్టమర్లకు భరోసానిచ్చేలా కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 30ఏళ్ల కాలంగా కస్టమర్లు పెట్టుకున్న విశ్వాసానికి ఏమాత్రం భంగం కలగకుండా ప్రాజెక్టులను చేపట్టామని, ఇకపై అంతకు మించిన ఆత్మ విశ్వాసంతో ఇకపై కూడా వాసవి గ్రూప్ పనితీరు ఉంటుందని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యెర్రం విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

మూడు దశాబ్ధాల కాలంగా నిర్మాణ రంగంలో హైదరాబాద్ కేంద్రంగా వాసవి గ్రూప్ తిరుగులేని వ్యాపార సంస్థగా ఎదిగింది.



ఓపెన్ ప్లాట్ల నుంచి కమర్షియల్ హైరైజ్ ప్రాజెక్టుల వరకు అన్ని రకాల నిర్మాణాలను దిగ్విజయంగా పూర్తి చేశారు. మరో రెండు నెలల కాల వ్యవధిలోనే పది లక్షలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ప్రాజెక్టులను కస్టమర్లకు అందజేయనున్నాం. కానీ గడిచిన కొంత కాలంగా తమ విశ్వసనీయతను దెబ్బకొట్టేలా జరుగుతున్న తప్పుడు ప్రచారానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. కొంత ఒత్తిడి ఎదురైతున్నా... ప్రాజెక్టులను పూర్తి చేయాలనే ఉక్కు సంకల్పంతోనే పనులు చేపట్టాం. హైడ్రా పేరిట తమపై ఎన్నోరకాల ఒత్తిళ్లు చేసే ప్రయత్నాలన్నీ విఫలమైనట్లుగా తెలిపారు. ముఖ్యంగా వాసవి గ్రూప్ బాచుపల్లిలో చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు వాసవి అర్బన్. ఈ ప్రాజెక్టును చెరువు భూముల్లో నిర్మించినట్లుగా దుష్ప్రచారం జరుగుతూనే ఉంది. పూర్తి స్థాయి అనుమతులు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు ఇచ్చే ఎన్ఓసీలతో ప్రాజెక్టులను నిర్మించాం. కానీ హైడ్రా వచ్చిన తర్వాత తమపై కొంతమంది ఉద్దేశపూరకంగానే బెదిరింపులకు దిగే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా కస్టమర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహారిస్తున్నారు.

### విశ్వసనీయతను దెబ్బతీయలేరు...

హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం విస్తరించాలంటే... ప్రభుత్వమే చొరవ తీసుకోవాలి. ముఖ్యంగా బిల్డర్లు, కొనుగోలుదారులకు నమ్మకాన్ని కలిగించేలా ప్రభుత్వం వ్యవహారిస్తోంది. కానీ కొంతమంది సోషల్ మీడియాను ప్రచారాస్త్రం చేసుకుని దిగజారిన కథనాలకు తెరలేపుతున్నారు. దీంతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పోతుందే తప్పా... తమ వినియోగదారుల విశ్వాసాన్ని దెబ్బతీయలేవన్నారు. అదేవిధంగా ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగానికి ప్రాధాన్యతనిస్తూ పాలసీ విధానాలు చేపట్టడం వలన క్రమంగా మార్కెట్ పుంజుకొంటుంది. ప్రస్తుతం నిర్మాణంలో చివరి దశలో ఉన్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసి కస్టమర్లకు అందించడంపై దృష్టి పెట్టాం. దాదాపు అన్ని ప్రాజెక్టుల్లో ఇన్వెంటరీ పూర్తి చేసే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాం.

### తప్పడు కథనాలపై చట్టపరమైన చర్యలు...

ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు, తమపై జరుగుతున్న తప్పడు ప్రచారంపై చట్టపరమైన చర్యలకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే కొన్ని సోషల్ మీడియా మాధ్యమాల్లో జరుగుతున్న కథనాలపై పరువు నష్టం దావాతోపాటు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశాం. ఏమాత్రం సిగ్గు లేకుండా మీడియా సంస్థల మాటున కొందరు భయభ్రాంతులకు దిగుతున్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని పోలీసులను ఆశ్రయించాం. దీంతోపాటు హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను దెబ్బకొట్టే విధంగా జరుగుతున్న దుష్ప్రచారాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటికే దీనిపై రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులంతా కలిసి ఈ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వివరించినట్లుగా విజయ్ కుమార్ తెలిపారు.

విశాల భారతి Real Talk
రియల్ టాక్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
2
ఆదివారం,
24.11.2024
హైదరాబాద్



"నిర్మాణ రంగంలో 30 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈస్ట్ హైదరాబాద్ కేంద్రంగా 34 ప్రాజెక్టులను పూర్తి చేసిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ సాయి హరిహర ఎస్టేట్స్. మరి కొన్ని భారీ ప్రాజెక్టులను కస్టమర్ల ముందుకు తీసుకువచ్చింది. నాణ్యతలో ఏమాత్రం రాజీపడకుండా, కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే ధరల్లో లగ్జీరియస్ ప్రాజెక్టులను నిర్మిస్తోంది. వెస్ట్ సిటీ తరహాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈస్ట్ సిటీ కేంద్రంగా తమ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్నాయి. ఇప్పటివరకు రెసిడెన్షియల్, కమర్షియల్, రిటైల్, హాస్పిటాలిటీ రంగంలో వినూత్న రీతిలో ప్రాజెక్టులను చేపడుతున్న హరిహర ఎస్టేట్స్ ఉప్పల్ కేంద్రంగా శ్రీసాయి విరాధ్య, ఐటీ కేంద్రమైన పోచారంలో శ్రీసాయి కాకతీయ, కీసరలో వసంత్ విల్లా, ఫిర్జాదిగూడలో శ్రీ సాయి యతిక పేరిట భారీ ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నాయి. మెరుగైన జీవనశైలికి అనుగుణంగా చేపడుతున్న ఈ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల విశేషాలతో ఈ వారం రియల్ టాక్."

# విలాసవంతమైన 'హరి'విల్లు




- ఈస్ట్ సిటీ కేంద్రంగా విలాసవంతమైన నివాసాలు
- విస్తరిస్తున్న శ్రీసాయి హరిహర ఎస్టేట్స్ ప్రీమియం ఫ్లాట్లు, విల్లాలు

విశాలభారతి, హైదరాబాద్ :

28లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న 34 ప్రాజెక్టులను డెవలప్ చేసి, 1700కు పైగా మంది కస్టమర్ల సొంతింటి కలలను నెరవేర్చిన హరిహరి ఎస్టేట్స్... అంతర్జాతీయ, కేంద్రీయ విద్యా సంస్థలకు సమీపంలో ఉండేలా ప్రాజెక్టులను చేపడుతోంది.అదేవిధంగా మెరుగైన వైద్య సదుపాయాలు, సౌకర్యవంతంమైన రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రాజెక్టులను డిజైన్ చేయడంలో హరిహర నిర్మాణ సంస్థ అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. అందుకు అనువైన ప్రాంతాలను ఎంపిక చేసుకుని ప్రాజెక్టులను చేపట్టగా... ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు కూడా అదే తీరుగా పూర్తి చేస్తోంది.

**నిర్మాణ రంగంలో 30ఏళ్ల అనుభవం...**

నిర్మాణ రంగంలో గడిచిన 30 ఏళ్లుగా 34 ప్రాజెక్టులకు హరిహరి ఎస్టేట్స్ దిగ్విజయంగా పూర్తి చేసింది. రెసిడెన్షియల్, కమర్షియల్, హైరైజ్ ప్రాజెక్టులతో ప్రధానంగా ఈస్ట్ సిటీ కేంద్రంగా ప్రాజెక్టులను నిర్మించింది. ఆ తర్వాత ఐటీ కారిడార్ విస్తరించిన గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్ కేంద్రంగా భారీ రెసిడెన్షియల్ అపార్టుమెంట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటివరకు 28లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ప్రాజెక్టులను పూర్తి చేసిన హరిహర నిర్మాణ సంస్థ... ప్రస్తుతం ఐటీ కారిడార్ తరహాలో విస్తరిస్తున్న ఈస్ట్ సిటీలో కొత్త ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇటీవల విల్లా ప్రాజెక్టులు, హైరైజ్ నిర్మాణాలకు గణనీయంగా ఆదరణ ఉన్న నేపథ్యంలో వినూత్న రీతిలో ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లుగా హరిహరి యాజమాన్యం తెలిపింది. ప్రాజెక్టులు నిర్మించడం కంటే కొనుగోలుదారుల విశ్వసనీయతను పెంచుకోవడం, ఆహ్లాదకరమైన కలల సౌధాలను అందించి సంతోషాలను పెంచేందుకు హరిహరి తొలి ప్రాధాన్యతనిస్తుందని సీఎండీ యాదవ రెడ్డి పేర్కొన్నారు.

**2.85 ఎకరాల విస్తీర్ణంలో శ్రీసాయి యతిక..**


వరల్డ్ క్లాస్ క్లబ్, స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్ కోర్టు, మినీ థియేటర్, కాన్ఫరెన్స్ హాల్, ఇండోర్ గేమ్స్, ఏసీ జిమ్ సదుపాయంతో 2.85 ఎకరాల విస్తీర్ణంలో సువిశాలమైన త్రిపుల్ బెడ్రూం ఫ్లాట్లతో పిర్జాదిగూడలో శ్రీసాయి యతిక పేరిట హరిహర ఎస్టేట్ చేపట్టింది. రేరా అనుమతులతో, నాణ్యతలో ఏమాత్రం రాజీపడకుండా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో ఒక్క ఫ్లాట్ విస్తీర్ణం 1635 చదరపు అడుగుల నుంచి 2435 అడుగుల మేర ఉంది. ఇందులో ఆఫర్డబుల్ ధరల్లో లగ్జరీ ప్రాజెక్టుగా తీర్చిదిద్దుతోంది. 10 అంతస్తుల్లో చేపట్టి, పిర్జాదీగూడ కేంద్రంగా ల్యాండ్ మార్క్ ప్రాజెక్టుగా చేపట్టింది.

**కీసర చేరువలో ట్రిపులెక్స్ విల్లాలు...**

అవుటర్ రింగు రోడ్డుకు సమీపంలో, ఈస్ట్ సిటీ కేంద్రంగా విస్తరించిన ఐటీ కారిడార్‌లో హరిహర ఎస్టేట్ మరో లగ్జరీ ట్రిపులెక్స్ ప్రాజెక్టును వసంత్ విల్లా పేరిట నిర్మించింది. ఆరు ఎకరాల విస్తీర్ణంలో 187 నుంచి 223 చదరపు గజాల విస్తీర్ణంలో ఉండే విల్లాలను చేపట్టింది. హెచ్ఎండీఏ అనుమతులు, రేరా గుర్తింపు పొందిన ఈ ప్రాజెక్టు అవుటర్ రింగు రోడ్డుకు సమీపంలో ఉండటంతో అత్యంత ఖరీదైన విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీ నిలవనుంది. స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్ కోర్టు, చిల్డ్రన్ ప్లే ఏరియా, బంకెట్ మల్, పచ్చదనం నిండిన పరిసరాలతో ఈ ప్రాజెక్టు ఓఆర్ఆర్‌కు మరింత వన్నె తీసుకురానుంది.

**పోచారం వేదికగా ఆఫర్డబుల్ ప్రాజెక్టు**

ఐటీ కారిడార్ విస్తరించిన పోచారం కేంద్రంగా ఆపర్డబుల్ రేంజ్ ప్రాజెక్టును హరిహర శ్రీసాయి కాకతీయ బ్రాండ్‌తో డబుల్, త్రిపుల్ బెడ్రూం ప్రాజెక్టును హరిహర ఎస్టేట్ చేపట్టింది. మూడు ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో ఫ్లాట్ సైజ్ 1335 చదరపు అడుగుల నుంచి 1600 చదరపు అడుగులతో బ్రాండ్ న్యూ ఫ్లాట్లను నిర్మిస్తోంది. 15వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే క్లబ్ హౌజ్ తోపాటు అమెనిటీస్ లో ఏ మాత్రం రాజీ పడకుండా.. వినియోగదారులకు అవసరాలకు అనువైన వసతులను అందుబాటులోకి తీసుకువచ్చింది. 15 ఫ్లోర్లతో చేపట్టిన ప్రాజెక్టులో 360 ఫ్లాట్లు అందుబాటులో ఉండగా... వరంగల్ హైవేకు సమీపంలో ఉండేలా ప్రాజెక్టును డెవలప్ చేస్తోంది.




## ఉప్పల్ కేంద్రంగా విరాధ్య...

ఈస్ట్ సిటీలోని ప్రధాన రెసిడెన్షియల్ ఏరియాగా డెవలప్ అవుతున్న ఉప్పల్‌లో హరిహర శ్రీసాయి విరాధ్య పేరిట విలాసవంతమైన హైరైజ్ ప్రాజెక్టును చేపడుతోంది. రెండు ఎకరాల విస్తీర్ణంలో చేపట్టి ఈ ప్రాజెక్టులో 2005 చదరపు అడుగుల నుంచి 2359 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ప్రీమియం సైజ్ ఫ్లాట్లను నిర్మిస్తోంది. ఐటీ ఉద్యోగులు, ఆధునాతన జీవనశైలిని కోరుకునేవారికి అనువుగా సౌకర్యవంతమైన ప్రాజెక్టుగా డెవలప్ చేస్తుండగా.. రేరా గుర్తింపు కూడా పొందిన విరాధ్య ఉప్పల్ ప్రాంతంలోనే విలాసవంతమైన ప్రాజెక్టుగా గుర్తింపును తెచ్చుకున్నది.

## వెస్ట్ సిటీకి ధీటుగా ప్రీమియం ప్రాజెక్టులు...



"మారుతున్న జీవనశైలికి అనుగుణంగా హరిహర ప్రాజెక్టులు ఉంటాయి. మోడ్రన్ సౌలతులతో ఈస్ట్ సిటీలో ప్రధానంగా రెసిడెన్షియల్ ప్రాజెక్టులను కస్టమర్లకు అందిస్తున్నాం. ఒకప్పుడు హైరైజ్ ప్రాజెక్టులు అంటే కేవలం వెస్ట్ జోన్‌లోనే ఎక్కువగా కనిపించేవి. కానీ వెస్ట్ సిటీ ధరల కంటే నేపథ్యంలో ఈ ప్రాంతంలో బడ్జెట్ ఫ్రెండ్లీ ప్రీమియం ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి. ఇక నిర్మాణ, భూముల ధరలు కూడా తక్కువే ఉండటంతో... సాధారణ, మధ్య తరగతి జనాలకు కూడా హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులను అందుబాటు ధరల్లో అందించడానికి ఆస్కారం ఉంటుంది. నగరం నలువైపులా క్రమంగా ఐటీ కంపెనీలు విస్తరిస్తుండగా... ఐటీ రంగానికి రెండో కేంద్రంగా ఈస్ట్ సిటీ మారుతుంది. ఈ క్రమంలో జెన్ పాక్ట్, టీసీఎస్, టెక్ మహీంద్ర వంటి బడా కంపెనీలు ఇక్కడి నుంచి కార్యాకలాపాలు నిర్వహిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఐటీతోపాటు ఐటీయేతర రంగాలకు కూడా ఈస్ట్ కేంద్రంగా మారనుంది. హైటెక్ సిటీ తరహాలో హైరైజ్ కల్చర్ ఉప్పల్ కేంద్రంగాను శరవేగంతో అభివృద్ధి చెందుతుంది. ఫిర్జాదిగూడలో హరిహర శ్రీసాయి వీరాధ్య బ్రాండ్ నేమ్‌తో 10ఫోర్లలలో, 214 యూనిట్ల ప్రాజెక్టును కస్టమర్ల ముందుకు తీసుకువస్తున్నాం. పోచారం క్రాస్ రోడ్డు, వరంగల్ హైవేకు ఆనుకుని హరిహర శ్రీసాయి కాకతీయ పేరుతో మరో హైరైజ్ ప్రాజెక్టును 360యూనిట్లతో 15 ఫ్లోర్లతో నిర్మిస్తున్నాం. ప్రాజెక్టులన్నీ నిర్మాణంలో ఉండగా... త్వరలో కస్టమర్లకు అందించనున్నాం."

**- యాదవ రెడ్డి, సీఎండీ, హరిహర ఎస్టేట్స్**

